క్లుప్తంగా

వేడుకగా గంధ మహోత్సవం

నెల్లూరు(బృందావనం): నగరంలోని 42వ డివిజన్లో గల మీరామొహిద్దీన్ దర్గాలో గంధ మహోత్సవాన్ని వేడుకగా గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ ప్రత్యేక దువా చేశారు. అనంతరం కోటమిట్టలోని యూసుఫియా మసీదు నుంచి గాంధీబొమ్మ వరకు చేపట్టిన ప్రదర్శనలో ఆయన పాల్గొన్నారు. ముస్లింలకు మిలాద్ – ఉన్ – నబీ శుభాకాంక్షలను తెలియజేశారు. డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్లు కరిముల్లా, మైనార్టీ విభాగ జిల్లా అధ్యక్షుడు సిద్దిఖ్, వక్ఫ్ బోర్డు జిల్లా చైర్మన్ మీరామొహిద్దీన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు అతహర్‌బాషా, బాబా తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

కోవూరు: మత్తు రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు యువత ముందుకు రావాలని కోవూరు ఎస్‌ఈబీ సీఐ నరహరి పేర్కొన్నారు. ఆపరేషన్ పరివర్తన్ 2.0 కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాలు, సారా, తదితరాలతో సంభవించే అనర్థాలపై గురువారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాన్ని పలువురు కోల్పోతున్నారని చెప్పారు. మత్తు పదార్థాలతో పట్టుబడితే చట్టరీత్యా కఠిన శిక్షలున్నాయని తెలిపారు. గ్రామాల్లో సారా తయారీ, మత్తు పదార్థాల విక్రయాలను వీడి సమాజంలో గౌరవంగా జీవించాలని సూచించారు. వీటి విక్రయాలపై 14500కు సమాచారమివ్వాలని, తెలియజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

బైక్ అదుపుతప్పి వ్యక్తికి గాయాలు

వెంకటాచలం: బైక్ అదుపుతప్పడంతో వ్యక్తి గాయపడిన ఘటన కసుమూరులో గురువారం చోటు చేసుకుంది. వివరాలు.. గూడూరుకు చెందిన అమరుల్లా పని నిమిత్తం కసుమూరుకు బైక్‌పై వచ్చారు. అనంతరం తిరిగెళ్తుండగా, కసుమూరు మలుపు రోడ్డు వద్ద ఆటో అడ్డు రావడంతో బైక్ అదుపుతప్పింది. గాయపడిన అమరుల్లాకు చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బలవర్ధక ఆహారంపై అవగాహన

కొడవలూరు: పోష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా మండలంలోని పెమ్మారెడ్డిపాళెం అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు బలవర్ధక ఆహారంపై గురువారం అవగాహన కల్పించారు. చిరుధాన్యాలు, పాలు, ఆకుకూరలు, గుడ్లు తీసుకోవడం ద్వారా రక్తహీనత సమస్యను అధిగమించొచ్చని చెప్పారు. అంగన్‌వాడీ కార్యకర్తలు చంద్రలీలమ్మ, విజయమ్మ, అరుణ, కామేశ్వరి, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

సీహెచ్‌సీకి డెంటల్ చైర్ కేటాయింపు

పొదలకూరు: పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న డెంటల్ విభాగానికి రూ.2.5 లక్షల విలువైన చైర్‌ను ప్రభుత్వం కేటాయించింది. వాస్తవానికి దంత వైద్యానికి సంబంధించిన సేవలను ఇక్కడ అందిస్తున్నారు. అయితే పరీక్షలు నిర్వహించేందుకు సరైన చైర్ లేకపోవడంతో ఇబ్బంది నెలకొంది. ఈ క్రమంలో విషయాన్ని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి వైద్యాధికారులు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ తెలియజేశారు. వెంటనే స్పందించిన మంత్రి ప్రత్యేకంగా చైర్‌ను కేటాయించారు. త్వరలో ఇక్కడ రూట్ కెనాల్, క్యాప్ తదితర సౌకర్యాలతో కూడిన డెంటల్ ట్రీట్‌మెంట్‌ను అందజేయనున్నామని వైద్యులు తెలిపారు.

ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష

మనుబోలు: మండలంలోని వెంకన్నపాళెంలో శనివారం నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ కలెక్టర్ ఓబులేసు కోరారు. వెంకన్నపాళెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్న ఆర్బీకేలో వసతులను గురువారం పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. శిబిరంలో నలుగురు వైద్య నిపుణులు పాల్గొని వ్యాధిగ్రస్తులను పరిశీలించి మందులను అందజేయనున్నారని వివరించారు. కార్యక్రమ నిర్వహణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి సుబ్బరాజు, ఎంపీడీఓ ప్రసాద్, ఈఓపీఆర్డీ వెంకటరమణ, హెల్త్ సూపర్‌వైజర్ రమణయ్య, ఎమ్మెల్‌హెచ్‌పీ పూర్ణిమ, కార్యదర్శి చెంచుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పొదలకూరు: మండలంలోని దుగ్గుంటరాజుపాళెంలో శనివారం నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లను డిప్యూటీ కలెక్టర్ ఓబులేసు పరిశీలించారు. సర్వేను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. ఎంపీటీసీ సభ్యుడు రామిరెడ్డి, సర్పంచ్ వెంకటరమణయ్య, వైద్యాధికారి కిరణ్ రిషిత, విస్తరణాధికారి రవికుమార్, మస్తాన్‌బీ, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ముత్తుకూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండలంలో శనివారం నుంచి నిర్వహించనున్నామని మండల వైద్యాధికారులు తెలిపారు. డాక్టర్లు అనూష, దేవీకృప ఆధ్వర్యంలో ఓ బృందం.. డాక్టర్లు చందన ప్రియ, మస్తాన్‌బాబు ఆధ్వర్యంలో మరో బృందం కార్యక్రమాన్ని నిర్వహించనుంది.

'నా భూమి – నా దేశం' నేడు



మాట్లాడుతున్న వికాస్ మర్మత్

నెల్లూరు(బారకాసు): భారత ప్రభుత్వ సాంస్కృతిక.. యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖల ఆదేశాల మేరకు 'నా భూమి – నా దేశం' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించనున్నామని కమిషనర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. కార్పొరేషన్ కార్యాలయంలోని తన చాంబర్‌లో విలేకరులతో గురువారం ఆయన మాట్లాడారు. దేశభక్తి స్ఫూర్తిని పెంపొందించేలా అమృత కలశ యాత్రను నిర్వహించనున్నామని వెల్లడించారు. డివిజన్ స్థాయిలో డోలు, నగారా వంటి సంప్రదాయ సంగీత వాయిద్యాలతో ఇంటింటికీ తిరిగి మట్టి.. అమృత కలశాల్లో బియ్యాన్ని సేకరించనున్నామని వెల్లడించారు. సచివాలయ వార్డు అడ్మిన్ కార్యదర్శుల నేతృత్వంలో ప్రజలతో పంచప్రాణ ప్రతిజ్ఞను చేయించనున్నామని తెలిపారు. అమరవీరులకు సత్కారంతో పాటు స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎస్ఎస్ఎస్, ఎన్‌సీసీ, అంగన్‌వాడీ కార్యకర్తలను భాగస్వామ్యం చేస్తూ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నామని తెలిపారు.

కోలాహలంగా యూత్ రిట్రీట్



నెల్లూరు(బృందావనం): వీఆర్సీ సెంటర్‌లోని బాప్టిస్ట్ చర్చి డొనీహాల్ వార్షిక ఒక రోజు యూత్ రిట్రీట్‌ను గురువారం ఘనంగా నిర్వహించారు. వివిధ కార్యక్రమాలను సంఘ కాపరి రెవరెండ్ శ్యామ్‌సన్‌కుమార్ ఆధ్వర్యంలో జరిపారు. ముఖ్యవాక్యోపదేశకులుగా హాజరైన పాస్టర్ ఆండ్రూస్ (తిరుపతి), పాస్టర్ జాన్‌వెస్లీ (చీరాల) బైబిల్ సందేశాన్ని అందించారు. పరివర్తన నాటిక ప్రత్యేకాకర్షణగా నిలిచింది. బైబిల్ క్విజ్, పాటల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. క్వైర్ డైరెక్టర్ బిల్లీ శ్యామ్‌సన్ నేతృత్వంలో జానీజో, శ్వేత శ్యామ్‌సన్ బృందాలు ఆలపించిన భక్తి గీతాలు అలరించాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న 50 చర్చిల నుంచి 500 మంది యువత హాజరయ్యారు. సంఘ చైర్మన్ సురేంద్ర, కార్యదర్శి గుర్రం అరుణ్‌కుమార్, కోశాధికారి విజయభాస్కర్, యూత్ డైరెక్టర్ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

రేబిస్‌పై అవగాహన అవసరం



నెల్లూరు(బారకాసు): రేబిస్ వ్యాధిపై అవగాహన అవసరమని రెడ్‌క్రాస్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యులు వాకాటి విజయ్‌కుమార్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మద్రాస్ బస్టాండ్ సమీపంలోని కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని రెడ్‌క్రాస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. తొలుత హెన్రీ డ్యునాట్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నగరంలోని రెడ్‌క్రాస్ ఏఆర్వీ వ్యాక్సిన్ సెంటర్‌లో యాంటీ రేబిస్ వ్యాక్సిన్‌ను రోజుకు 50 నుంచి 60 మంది వరకు వేస్తున్నామని వివరించారు. అనంతరం ఏఆర్వీ క్లినిక్ కో కన్వీనర్ రమణయ్యను సత్కరించారు. రెడ్‌క్రాస్ జిల్లా శాఖ కోశాధికారి సురేష్‌కుమార్‌జైన్, మేనేజింగ్ కమిటీ సభ్యుడు కలికి శ్రీహరిరెడ్డి, సీనియర్ స్టేట్ కో ఆర్డినేటర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాషువా జయంతి



సత్కారం అందుకున్న అతిథులతో నిర్వాహకులు

నెల్లూరు (టౌన్): మహాకవి జాషువా కల్పనా శక్తి అమోఘమని విశ్రాంత తెలుగు ఆచార్యులు తలారి మాలకొండయ్య పేర్కొన్నారు. దర్గామిట్టలోని వెంకటేశ్వర విద్యాలయంలో కవికోకిల గుర్రం జాషువా జయంతిని ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. అనంతరం అతిథులను సత్కరించారు. అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెరుగు రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణశ్రీ, సభాధ్యక్షుడు శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటప్పయ్య, తెలుగు అధ్యాపకుడు చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

యానాదుల సంక్షేమ సంఘ సమావేశం



నెల్లూరు(వీఆర్సీసెంటర్): రానున్న ఎన్నికల్లో ఐదు అసెంబ్లీ స్థానాలకు సంబంధించిన టికెట్లను యానాదులకు కేటాయించాలని యానాదుల సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పెంచలయ్య పేర్కొన్నారు. నగరంలోని జెట్టి శేషారెడ్డి ట్రస్ట్ భవన్‌లో గురువారం నిర్వహించిన యానాదుల సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. యానాదుల నివసించే కాలనీలను అధికారులు సందర్శించాలని కోరారు. మేయర్ స్రవంతి, నేతలు వెంకటసుబ్బయ్య, శ్రీనివాసచక్రవర్తి, సుబ్బారావు, బ్రహ్మయ్య, ప్రభావతి, సతీష్‌చంద్ర, రమేష్, శ్రీనివాసరావు, ఉషా, వరలక్ష్మి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సమస్యలను పరిష్కరించాలి



నెల్లూరు(బృందావనం): జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నిరుపేద ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారి సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ ముస్లిం సంక్షేమ సంఘ జిల్లా శాఖ కృషి చేయాలని అనంతసాగరం దర్గా పీఠాధిపతి మాజిద్ సాహెబ్ పేర్కొన్నారు. కోటమిట్టలో సంఘ జిల్లా శాఖ అధ్యక్షుడు షబ్బీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఉపాధ్యక్షులు షానవాజ్, జమీర్, చీఫ్ సెక్రటరీ సమీవుల్లా, సహాయ కార్యదర్శులు జహీర్, రఫీ, లీగల్ అడ్వైజర్ ఇలియాజ్ అహ్మద్, కోశాధికారి అబ్దుల్ సలామ్, జిల్లా అధికార ప్రతినిధి జియావుద్దీన్ పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్ – ఉన్ – నబీ



నెల్లూరు(బృందావనం): మిలాద్ – ఉన్ – నబీని మహాత్మాగాంధీనగర్‌లో మదరసా ఏ నూరుల్ ఇస్లాం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. వ్యవస్థాపకుడు మౌల్వీ ఇస్మాయిల్ ఖాదరీ ఆధ్వర్యంలో జులుస్‌ను చేపట్టారు. అనంతరం ఫాతేహాను నిర్వహించారు.

జీజీహెచ్‌లో పండ్లు పంపిణీ



నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని జిల్లా ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లను ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో గురువారం అందజేశారు. భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకొని కార్యక్రమాన్ని చేపట్టారు. సీపీఐ నగర సహాయ కార్యదర్శి సిరాజ్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, నేతలు షానవాజ్, గౌస్, మధు, బాదుల్లా, అల్తాఫ్, ఉమర్, సుభానీ, తదితరులు పాల్గొన్నారు.

షిర్డీలో సింహపురి భక్తుల పల్లకి ఉత్సవం



నెల్లూరు(బృందావనం): సింహపురికి చెందిన వందలాది మంది సాయిభక్తులు షిర్డీ పురవీధుల్లో పల్లకి ఉత్సవాన్ని సాయిదర్బార్ అద్దాల మందిర ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. మందిర కమిటీ చైర్మన్ మధుసాయి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): గోమతినగర్ సబ్‌స్టేషన్ పరిధిలో గల రామలింగాపురం ఫీడర్‌లో మరమ్మతులు, తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా శుక్రవారం ఉండదని నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సోమశేఖర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రామలింగాపురం, ముత్యాలపాళెం, మినీబైపాస్ రోడ్డు, తదితర ప్రాంతాల్లో ఉదయం ఏడు నుంచి 11.15 వరకు సరఫరా ఉండదని చెప్పారు.

గుర్తింపు కార్డుల అందజేత



నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): గౌతమ బుద్ధ వాకర్స్ సభ్యులు 109 మందికి గుర్తింపు కార్డులను అసోసియేషన్ అధ్యక్షుడు అరవ రాయప్ప ఆధ్వర్యంలో గురువారం అందజేశారు. నేతాజీ సుబ్బారెడ్డి, వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ కోశాధికారి నలుబోలు బలరామయ్యనాయుడు, డిప్యూటీ గవర్నర్లు శింగంశెట్టి మురళీమోహన్‌రావు, మెట్టు సుధాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ కేబినెట్ ట్రెజరర్ శ్రీమన్నారాయణ, క్లబ్ సెక్రటరీ రమణయ్య, కోశాధికారి పళని తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్, జేసీకి కృతజ్ఞతలు

నెల్లూరు(దర్గామిట్ట): విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం నిర్వహించనున్న రాష్ట్ర రెవెన్యూ కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యే ఉద్యోగులకు అనుమతి మంజూరు చేసిన కలెక్టర్ హరినారాయణన్, జేసీ కూర్మనాథ్‌కు ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అల్లంపాటి పెంచలరెడ్డి, డానియల్ పీటర్ కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ మేరకు వారు గురువారం ఒక ప్రకటనను విడుదల చేశారు.

యూటీఎఫ్ నేతల నిరసన



నెల్లూరు (టౌన్): జీపీఎస్ బిల్లును వ్యతిరేకిస్తూ అన్నమయ్య సర్కిల్లోని యూటీఎఫ్ కార్యాలయ ఎదుట నిరసనను గురువారం చేపట్టారు. పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నవకోటేశ్వరరావు కోరారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి చలపతిశర్మ, శేషు, ఉపాధ్యక్షుడు అచ్చయ్య, కోశాధికారి మురళీధర్‌రావు, జిల్లా కార్యదర్శులు సురేంద్రబాబు, నాగిరెడ్డి, బాలరాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులు ఐకమత్యంగా ఉండాలి

నెల్లూరు(మినీబైపాస్): ప్రభుత్వ పథకాలపై మత్స్యకారులకు అవగాహన కల్పిస్తున్నామని జాతీయ మత్స్యకారుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు అప్పలరాజు పేర్కొన్నారు. ఈ మేరకు ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో గురువారం ఆయన మాట్లాడారు. మత్స్యకారులు ఐకమత్యంగా ఉండాలని కోరారు.

విశ్వరూప మహా పాదయాత్ర జయప్రదానికి పిలుపు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): ఎస్సీ వర్గీకరణ సాధన కోసం అక్టోబర్ నాలుగు నుంచి చేపట్టనున్న విశ్వరూప మహా పాదయాత్రను జయప్రదం చేయాలని ఎమ్మెర్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి వాసుదేవరావు పిలుపునిచ్చారు. నగరంలోని అంబేడ్కర్ భవన్‌లో విలేకరుల సమావేశంలో గురువారం ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా విజయవాడలో శనివారం నిర్వహించనున్న విశ్వరూప రాష్ట్ర సదస్సుకు తరలిరావాలని కోరారు. నేతలు సుధాకర్, అంబేడ్కర్, రమేష్, ఉదయ్‌కృష్ణ, శేషయ్య, జానకి, లక్ష్మమ్మ, హజరత్, పెంచలయ్య, మమత, కుమారి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నేతలు

భక్తిశ్రద్ధలతో అనంతపద్మనాభస్వామి వ్రతం



విశేషాలంకారంలో అనంతపద్మనాభస్వామి



ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న రవీంద్రబాబు

నెల్లూరు(బృందావనం): సంతపేట బ్రాహ్మణవీధిలోని రమా సహిత సత్యనారాయణస్వామి మందిరంలో గల వ్యాసరాజ మఠంలో అనంతపద్మనాభస్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో గురువారం నిర్వహించారు. సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం, పూజలను ప్రధానార్చకుడు కృష్ణాచార్ ఆధ్వర్యంలో జరిపారు. ఉభయకర్తలుగా మమత, అశోక్‌రెడ్డి దంపతులు వ్యవహరించారు. వ్యాసరాజ మఠంలో అక్టోబర్ తొమ్మిదిన నిర్వహించనున్న విద్యాపయోనిధుల ఆరాధన మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆహ్వాన పత్రికలను మఠం మేనేజర్ తడకపల్లి రవీంద్రబాబు ఆవిష్కరించారు. సింహపురి మధ్వ సంఘ అధ్యక్షుడు దేవరసు ప్రవీణ్, మందిర గౌరవ కార్యనిర్వాహకుడు అరవపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

చీరల పంపిణీ



నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని వీఆర్సీ గ్రౌండ్స్‌లో మిలాద్ – ఉన్ – నబీ పర్వదినాన్ని వీఆర్సీ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. పేద ముస్లిం మహిళలకు చీరలను అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. వీఆర్సీ గ్రౌండ్స్‌లో మిలాద్ – ఉన్ – నబీ వేడుకలను తొలిసారిగా నిర్వహించామని వివరించారు. న్యాయవాది నన్నే సాహెబ్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ రియాజ్ అహ్మద్, డాక్టర్లు భాస్కర్‌రావు, పెంచలయ్య, ఈశ్వర్‌రెడ్డి, వనిత వాకర్స్ అధ్యక్షురాలు పర్వీన్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు యస్దానీ, ధరియావళి, వెంకటేశ్వరరావు, శ్రీనివాసులు, రమణమూర్తి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

8న సామాజిక సమరసత సమ్మేళనం



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

నెల్లూరు(బృందావనం): అసమానతలు, దురాచారాలను రూపుమాపేందుకు సామాజిక సమరసత వేదిక కృషి చేస్తోందని వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోడూరు సత్యం పేర్కొన్నారు. రమేష్‌రెడ్డి నగర్‌లోని ఆరెస్సెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గురువారం ఆయన మాట్లాడారు. నవ సమాజ నిర్మాణానికి కృషి చేసిన మహనీయులను స్మరిస్తూ గొలగమూడిలోని భగవాన్ వెంకయ్యస్వామి ఆశ్రమంలో సమరసత సమ్మేళనాన్ని అక్టోబర్ ఎనిమిదిన నిర్వహించనున్నామని వెల్లడించారు. తొలుత పోస్టర్లను ఆవిష్కరించారు. న్యాయవాది రాజేంద్ర, ప్రాంత మహిళా ప్రముఖ్ జయప్రద, సుబ్రహ్మణ్యం, జయప్రకాష్, శ్రీనివాసులు, బూదూరు కేశవరామ్, డాక్టర్ సతీష్, రవి, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం



నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని గీతామయి వృద్ధాశ్రమంలో అన్నదానాన్ని అమ్మా యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఫౌండేషన్ సేవకుడు శశికిరణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వివిధ ప్రాంతాల్లో ఆహార పొట్లాలను అందజేశారు. నిర్వాహకుడు రమేష్‌బాబు, శశికిరణ్, కార్తికేయ, వంశీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

3కే రన్ నేడు

నెల్లూరు(బారకాసు): వరల్డ్ హార్ట్ డేను పురస్కరించుకొని గాంధీబొమ్మ సెంటర్ నుంచి 3కే రన్‌ను శుక్రవారం ఉదయం నిర్వహించనున్నామని కిమ్స్ హాస్పిటల్ నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుండె వ్యాధులపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని పేర్కొన్నారు. దర్గామిట్టలోని కిమ్స్ హాస్పిటల్ వరకు రన్‌ను జరపనున్నామని వివరించారు.

సిమెంట్ బెంచీల బహూకరణ

నెల్లూరు(బృందావనం): మూలాపేటలోని అన్నదేవుల గోవిందరెడ్డి సరస్వతీ సమాజానికి సిమెంట్ బెంచీలను సంఘ సభ్యులు గురువారం బహూకరించారు. సీనియర్ అడ్వొకేట్ తంజావూరు శ్రీనివాసరావు, సమాజ ఉపాధ్యక్షుడు కల్పం శ్రీనివాసులు, విశ్రాంత ఎస్సై శిఖరం బాలకోటేశ్వరరావు, కృష్ణమూర్తి, అధ్యక్ష, కార్యదర్శులు మోపూరు పెంచలయ్య, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE OF CHITTOOR
O.E.P.No. 50 of 2017
O.S.No.13 of 2011
(Senior Civil Judge :Piler)
Between:
Peddireddy Venkataswamy Reddy ...Decree Holder
And:
Bommadi Chenna Reddy(died) & others ...Judgement Debtors
NOTICE TO 4[TH] JUDGEMENT DEBTOR
To
4[th] J.Dr. Smt P.SHONHA RANI, W/o Srinivasulu Reddy, R/at N.C.C.Colony,Podalakuru Road, NELLORE TOWN
Madam, Please take notice that in the above EP is posted to for sale of EP schedule properties and posted to 19-10-2023 for your appearance. If you do not appear on the above date at 10.30 A.M either in person or through an advocate, the matter will be decided exparte.
Sd/-V.RAMANARAYANA REDDY
Advocate for Decree Holder,
Chittoor, 24-09-2023

జనరల్ నోటీసు

నా క్లయింట్ రాయి సునీల్ తండ్రి రాయి సుబ్రమణ్యం, ముంగమూరు, నెల్లూరు జిల్లా వారి అనుమతి మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిని శ్రీనివాసులు ఉరుఫ్ తండ్రి రమణయ్య కలివెలపాళెం గ్రామం, నెల్లూరు రూరల్ మండలం వారియందు కొనుగోలు చేయుటకు నిర్ణయించుకున్నారు. సదరు శ్రీనివాసులు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని మద్రి వెంకటసాయికృష్ణ గారి నుండి రిజిష్టర్ విక్రయపత్రం తేది. 12.07.2023 డాక్యుమెంట్ నెం.9214/2023 ద్వారా కొనుగోలు చేసినారని, సదరు వెంకటసాయికృష్ణ ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని చలమచర్ల రంగనాయకమ్మ, చేవూరు గౌరి కలివెలపాళెం గార్ల వద్ద నుండి రిజిష్టర్ విక్రయపత్రం తేది. 16-12-2022 డాక్యుమెంట్ నెం. 18598/2022 దానికి సరియగు సవరణ పత్రము తేది 31-3-2023 డాక్యుమెంట్ నెం.4266/2023 ద్వారా కొనుగోలు చేసినారని సదరు రంగనాయకమ్మ మరియు చేవూరు గౌరి గార్లకి ఈ క్రింది షెడ్యూలు ఆస్తి వాళ్ళ తండ్రి గారైన విశల జోగారావు వారి మరణానంతరం వారసత్వరీత్యా సంక్రమించినదని సదరు జోగారావు గారికి ఈ షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీమతి ధలువాయి శ్రీదేవమ్మ తరపున GPA ఏజెంట్ కర్నాటి బ్రహ్మారెడ్డి నుండి రిజిష్టర్ విక్రయపత్రం తేది 9-9-1988 డాక్యుమెంట్ నెం.5609/1988 మరియు దాని సరియగు సవరణ పత్రం తేది 31-3-2023 డాక్యుమెంట్ 4257/2023 ద్వారా చెందినదని సదరు విశల జోగారావు గారికి ఆయన కుమార్తెలు చలమచర్ల రంగనాయకమ్మ మరియు చేవూరు గౌరి గారికి తప్ప ఇతర వారసులు ఎవరూ లేరని మరియు ఈ షెడ్యూలు దాఖలా ఆస్తిని ఎటువంటి పరాధీనములు, ఆరోపణలు, వ్యవహారములు, జప్తులు, క్లయిమ్‌లు, లీజులు, అగ్రిమెంట్లు లేవని చెబుతున్నారు. ఈ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనను ఎటువంటి ఆక్షేపణలు ఉన్నా ఈ పత్రికా ప్రకటన తేది నుండి 10 దినముల లోగా ఈ క్రింది అడ్రస్సుకు సరిఅగు ఆధారాలతో తెలుపుకొనవలసినది. తదుపరి ఆక్షేపణలు నా క్లయింటును బద్ధగించవు.

ఆస్తి షెడ్యూలు

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ యిలాకా, నెల్లూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో చేరిన నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్‌లో చేరిన పెదారుపల్లిలోని సర్వే నెం.21/2రు భూమి లేఅవుట్ చేయబడిన ప్లాను దాఖలా శ్రీదేవి కాలని అను పేరు గల ప్లాట్లు ప్రస్తుతం వార్డు నెం.26-4 రు, డోర్ నెం.1650 రుకు సమీపంలోని ప్లాట్లు నెం.181 రు ప్లాటు విస్తీర్ణము 33 అంకణములా 24 చదరపు అడుగులు లేక 266.66 చదరపు గజముల ఖాళీ స్థలమునకు హద్దులు:– తూర్పు: లేఅవుట్ రోడ్డు, దక్షిణం: నెం.180 రు ప్లాటు స్థలం, పడమర: నెం.176 రు ప్లాటు స్థలం, ఉత్తరం: నెం.182 రు ప్లాటు స్థలం. యీ హద్దులలోని 33 అంకణములా 24 చదరపు అడుగులు లేక 266.66 చదరపు గజములు ఖాళీ స్థలమున్నూ.

పెనుబాక గంగాధర రెడ్డి, B.Com., B.L.,
అడ్వకేట్, రమేష్‌రెడ్డి నగర్, నెల్లూరు –3, సెల్: 98493 49333